


## హోలీస్పిరిట్ పవర్ మినిస్ట్రీస్, రేణిగుంట

# గిన్నె

**మూలవాక్యము: లూకా 22:42 తండ్రీ, యీ గిన్నె నా యొద్దనుండి (తొలగించుటకు) నీ చిత్తమైతే తొలగించుము; అయినను నా యిష్టముకాదు, నీ చిత్తమే సిద్ధించునుగాక అని ప్రార్థించెను.**

**ముందుమాట:** ప్రభువైన యేసుక్రీస్తు తాను అప్పగింపబడిన రాత్రి గెత్సెమనె తోటలో చేసిన ప్రార్థన. తండ్రీ, యీ గిన్నె నా యొద్దనుండి (తొలగించుటకు) నీ చిత్తమైతే తొలగించుము; అయినను నా యిష్టముకాదు, నీ చిత్తమే సిద్ధించునుగాక అని ప్రార్థించెను. ప్రతి క్రైస్తవుడు నేర్చుకోవలసిన, చేయవలసిన ప్రార్థన మన ఇష్టాన్ని దేవుని పైన రుద్ధడం కాదు గాని, ఆయన చిత్తాన్ని నెరవేర్చటం.

**ఇంతకు ఆ గిన్నె ఏమిటి? (శ్రమల గిన్నె)**

**1. ఆయన ముఖము గాయపరచబడెను:**

**మార్కు14:65** కొందరు ఆయనమీద ఉమ్మివేసి ఆయన ముఖమునకు ముసుకువేసి, ఆయనను గుద్దుచు- ప్రవచింపుమని ఆయనతో చెప్పసాగిరి. బంట్రౌతులును ఆయనను అరచేతులతో కొట్టి పట్టుకొనిరి.

**2. ఆయన వీపు దున్నబడింది:**

**మార్కు 15:15** పిలాతు జనసమూహమును సంతోషపెట్టుటకు మనస్సుగలవాడై వారికి బరబ్బను విడుదలచేసి యేసును కొరడాలతో కొట్టించి సిలువవేయ నప్పగించెను.

**3. ఆయన తల గ్రుచ్చబడింది:**

**మత్త 27:29** ముండ్ల కిరీటమును అల్లి ఆయన తలకు పెట్టి, ఒక రెల్లు ఆయన కుడి చేతిలో నుంచి, ఆయన యెదుట మోకాళ్లూని- యూదుల రాజా, నీకు శుభమని ఆయనను అపహసించి

**4. ఆయన ప్రక్క పొడువబడింది:**

**యోహా 19:34** సైనికులలో ఒకడు ఈటెతో ఆయన ప్రక్కను పొడిచెను, వెంటనే రక్తమును నీళ్లును కారెను.

**5. ఆయన చేతులకు మేకులు దిగ గొట్టబడ్డాయి:**

**లూకా 24:39** నేనే ఆయనను అనుటకు నా చేతులను నా పాదములను చూడుడి; నన్ను పట్టి చూడుడి, నా కున్నట్టుగా మీరు చూచుచున్న యెముకలును మాంసమును భూతమున కుండవని చెప్పి

**6. ఆయన పాదములు పొడవబడ్డాయి:**

**కీర్త 22:16** కుక్కలు నన్ను చుట్టుకొని యున్నవి. దుర్మార్గులు గుంపుకూడి నన్ను ఆవరించియున్నారు. వారు నా చేతులను నా పాదములను పొడిచియున్నారు.

**7.ఆయన యెముకలు మాత్రం విరిగి పోలేదు:**

**యోహాను 19:33,34,36** వారు యేసునొద్దకు వచ్చి, అంతకుముందే ఆయన మృతిపొందియుండుట చూచి ఆయనకాళ్లు విరుగగొట్టలేదు గాని। సైనికులలో ఒకడు ఈటెతో ఆయన ప్రక్కను పొడిచెను, వెంటనే రక్తమును, నీళ్లును కారెను. అతని యెముకలలో ఒకటైనను విరువబడదు అను లేఖనము నెరవేరునట్లు ఇవి జరిగెను.

**ప్రవచనము:** కీర్తన 34:20 ఆయన వాని యెముకలన్నిటిని కాపాడును. వాటిలో ఒక్కటియైనను విరిగిపోదు.

**ఎందుకు ఆయన యెముకలు విరువబడలేదు:**

**పస్కా పశువు యొక్క యెముకలు విరువకూడదు : నిర్గమ 12:46** :- మీరు ఒక్క యింటిలోనే దాని తినవలెను దాని మాంసములో కొంచెమైనను ఇంటిలో నుండి బయటికి తీసుకొని పోకూడదు, దానిలో ఒక్క యెముకనైనను మీరు విరువకూడదు.

**యేసుక్రీస్తు మన పస్కా పశువు: 1కొరింథీ 5:7**.....ఇంతే కాక క్రీస్తు అను మన పస్కా పశువు వధింపబడెను.

**మనభాద్యత:**

**ఊహించటానికే కష్టమైన ఈ శ్రమ క్రీస్తు అనుభవించారు. కొదువుగా ఉన్నవి మనం సంపూర్ణం చేద్దాం.**

**పేతురు నేర్పిన సత్యము:**

**1పేతురు 4:1:**- క్రీస్తు శరీరమందు శ్రమపడెను గనుక మీరును అట్టి మనస్సును ఆయుధముగా ధరించుకొనుడి.

**పౌలు నేర్పిన సత్యము:**

**కొలస్సీ 1:24** ఇప్పుడు మీకొరకు నేను అనుభవించుచున్న శ్రమల యందు సంతోషించుచు, సంఘము అను ఆయన శరీరము కొరకు క్రీస్తు పడినపాట్లలో కొదువైన వాటియందు నా వంతు నా శరీరమందు సంపూర్ణము చేయుచున్నాను.

**పౌలు పడిన శ్రమలు:**

**2కొరింథీ :11:23-27** వారు క్రీస్తు పరిచారకులా? ...వెఱ్ఱివానివలె మాటలాడుచున్నాను, నేనును మరి ఎక్కువగా క్రీస్తు పరిచారకుడను. మరి విశేషముగా ప్రయాసపడితిని, మరి అనేక పర్యాయములు చెరసాలలో ఉంటిని: అపరిమితముగా దెబ్బలు తింటిని, అనేకమారులు ప్రాణాపాయములలో ఉంటిని. యూదులచేత 5మారులు ఒకటి తక్కువ 40 దెబ్బలు తింటిని: ముమ్మారు బెత్తములతో కొట్టబడితిని. ఒకసారి రాళ్లతో కొట్టబడితిని: ముమ్మారు ఓడ పగిలి శ్రమ పడితిని: ఒక రాత్రింబగళ్లు సముద్రములో గడిపితిని.

అనేక పర్యాయములు ప్రయాణములలోను, నదులవలనైన ఆపదలలోను, దొంగలవలనైన ఆపదలలోను, నా స్వజనుల వలనైన ఆపదలలోను, అన్యజనుల వలనైన ఆపదలలోను, పట్టణములో ఆపదలలోను, అరణ్యములో ఆపదలలోను, సముద్రములో ఆపదలలోను, కపట సహోదరులవలని ఆపదలలోను ఉంటిని. ప్రయాసతోను, కష్టములతోను, తరచుగా జాగరణములతోను, ఆకలిదప్పులతోను, తరుచుగా ఉపవాసములతోను, చలితోను, దిగంబరత్వముతోను ఉంటిని. ఇంకను చెప్పవలసినవి అనేకములున్నవి. పరిశుద్ధాత్మ దేవుడు పేతురు ద్వారా హెచ్చరించినట్లు, పౌలు క్రీస్తుకొరకు శ్రమ పడినట్లు మనము కూడా క్రీస్తు కొరకు శ్రమ పడుటకు సిద్ధపడుదాం...అలాంటి కృప ఆత్మ దేవుడు మనకందరికి అనుగ్రహించునుగాక.

**ముగింపు:**

ప్రపంచంలో అనేక మంది అనేక రకాలుగా హింసను అనుభవిస్తారు. చాలా మంది తెలియక అలాంటి సంధర్భాల్లో ఇరుక్కొని అనుభవిస్తారు. కాని యేసు క్రీస్తు అలా కాదు. తన బిడ్డల్ని పాప, శాప,

మరణ, నరకకూపం నుండి విడిపించి, పరిశుద్ధ పరలోకం చేర్చడానికి ఇష్టపడి హింసను అనుభవించాడు.ఇంతకు మించిన హింస భూమి పైన లేదు, ఉండదు.

(మత్తయి 20:20-23)లో గమనిస్తే జెబదయి కుమారుల తల్లి క్రీస్తుతో పరలోకములో తన కుమారులిద్దరు ప్రభువుకు చెరోవైపున కూర్చోవాలి అనే కోరిక బయలుపరచినపుడు క్రీస్తు అడిగిన మాట నా గిన్నెలోనిది త్రాగగలరా? చాలా సులువుగా అవునని చెప్పారాసోదరులు. వారు ఏమి త్రాగారో తెలుసా యాకోబు తలనరకబడింది. యోహాను కాలే నూనెలో వేయబడ్డాడు (అ.కా 12:1-2). యేసుప్రభువు గిన్నెలో త్రాగటమంటే ఏమిటో అర్థం చేసుకోండి. అది మామూలు గిన్నె కాదు సొంత బిడ్డలు కక్షతో రగిలి, తండ్రిపైన కసి తీర్చుకోవటం దేహశిక్ష ప్రక్కన పెడితే ఆ అపహాస్యం, ఎగతాళి, నింద, వెక్కిరింత ఇవే ఆవేధన భరితం.......